# వై.ఎన్. ప్లాటినం జూబిలీ వేడుకలకు
## పురంధరేశ్వరికి ఆహ్వానం



**నర్సాపురం,మేజర్‌న్యూస్:** శ్రీ వైఎన్ కళాశాలలో జనవరి నెలలో జరిగే 75 సంవత్సరాల ప్లాటినం జూబ్లీ వేడుకలకు కళాశాల కోశాధికారి పోలిశెట్టి శ్రీ రఘు రామారావు నాయకత్వంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరిని ఆహ్వానించారు.జనవరి 11వ తేదిన హాజరు అవుతానని పురందరేశ్వరి తెలిపినట్లు రఘురామారావు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతపల్లి కనక రావు,డీన్ డాక్టర్ గంధం శ్రీ రామకృష్ణ, విశ్రాంత తెలుగు శాఖాధ్యాపకులు డా.అరిపిరాల నారాయణరావు పాల్గొన్నారు. ఈసందర్భంగా కళాశాల ప్రెసిడెంట్ పొన్నపల్లి శ్రీ రామారావు,సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ చినిమిల్లి సత్య నారాయణ రావు హర్షం వ్యక్తం చేశారు.


18వ వసంతం
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
మంగళవారం,24 డిసెంబర్ 2024 8 పేజీలు


# అర్జీలు సత్వర పరిష్కారమే లక్ష్యం

**విభిన్న ప్రతిభావంతుల సమస్యలు మానవతా దృక్పథంతో పరిష్కరించాలి.. జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** విభిన్న ప్రతిభావంతుల సమస్యలపై వచ్చిన అర్జీలను సానుకూలంగా పరిష్క రించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారవేదిక (పిజిఆర్ఎస్)లో 308 అర్జీలు అందాయి. జిల్లా నలుమూలల నుంచి వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా విభిన్న ప్రతిభావంతుల నుండి అర్జీలను స్వీకరించేందుకు వేదిక కిందకు వచ్చివారి సమస్యలను స్వయంగా తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.వీరి సమస్యలను నిర్లక్ష్యంచేయకుండా మానవతా దృక్పథంతో పరిష్కరించాలన్నారు. విభిన్న ప్రతిభావంతులకు వారి వైకల్యాన్ని గుర్తించి సదరం ధృవీకరణ పత్రాలను, రేషన్ కార్డు, పెన్షన్ మంజూరుకు ఆయా శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని అందుకు అవసరమైన చర్యలు తీసుకొని విభిన్న ప్రతిభా వంతుల సహాయ సంచాలకులకు కలెక్టర్ సూచిం





చారు.ఈ సందర్భంగాభీమడోలు మండలం గుండు గొలనుకు చెందిన చింతా రవికుమార్ అర్జీనిస్తూ మధుమేహం వ్యాధి మూలంగా తనకాలును తీసివేశారని, కుడికాలుకు సంబంధించి సమస్యవుందని, సదరం ధృవీకరణ కూడా పొందానని ప్రస్తుతం ఇస్తున్న రూ.6వేల పెన్షన్‌ను రూ.15వేలు పెంపుకు చర్యలుతీసుకోవాలనికోరారు.అదేవిధంగాఉంగుటూరు మండలం వెల్లమెల్లికి చెందిన ఉమ్మట్లనాగమణి అర్జీనిస్తూ ఫించన్ మంజూరు కొరకు నూతన బియ్యం కార్డు మంజూరు చేయాలని కోరారు. సంబంధిత అర్జీలను పరిశీలిం చిన కలెక్టర్ వాటిపై అవసరమైన చర్యలకోసం సంబంధిత అధికారులను అక్కడికక్కడే ఆదేశాలు ఇచ్చారు.

**-అందిన అర్జీల్లో మరికొన్ని -** కొయ్యలగూడెం మండలం ధర్మారావుపేట కు చెందిన పెనుమత్స శ్రీరామరాజు అర్జీనిస్తూ తన భూమిని దౌర్జన్యంగా తన నుంచి స్వాధీనం చేసుకోవాలని కొంతమంది ప్రయత్నం చేస్తున్నారని, కావున తన భూమిని సర్వేచేసి ఇప్పించాలని కోరారు. జంగారెడ్డిగూడెం మండలం మైసన్నగూడెం కు చెందిన గండికోట వెంకటేశ్వరరావు అర్జీనిస్తూ తన భూమి ఆన్ లైన్ చేయించాలని కోరారు.

- తరువాయి 2లో..

# 27న ఎస్సీ వర్గీకరణ ఏక సభ్య కమీషన్ ఏలూరు పర్యటన

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాలలోని ఉప-వర్గీకరణపై విచారణ చేయడానికి నియమించిన ఏకసభ్య కమిషన్ రిటైర్డ్ ఐఎఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా ఈనెల 27వ తేదీన జిల్లాలో పర్యటించునున్నట్లు సాంఘీక సంక్షేమ శాఖ జెడి వి.జయప్రకాష్ తెలిపారు. ఈనెల 27వ తేదీ శుక్రవారం ఉదయం 11 గంటలకు ఏలూరు కలెక్టరేట్‌గోదావరిమీటింగ్‌హాల్‌లోజిల్లా యంత్రాంగం, వివిధ ఉపకులాలసభ్యులు, సంఘాల తో సమావేశమై వినతి పత్రాలు స్వీకరిస్తారన్నారు. ఏక సభ్య కమిషన్ ఉమ్మడి పశ్చిమగోదావరిజిల్లాలోని షెడ్యూల్ కులాలకు సంబంధించి, వ్యక్తులు, సంఘాలు, సంస్థలు, నుండి మెమోరాండం లేదా వినతి పత్రాలను స్వీకరించి పరిశీలన చేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికను సమర్పిస్తారని తెలిపారు. **కమిటీ పరిశీలించే అంశాలు** : రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వశాఖల్లో ,విద్యాసంస్థల్లో షెడ్యూల్ కులాల ఉపవర్గాల ప్రాతినిధ్యం నకు సంబంధించిన వినతులు పరిశీలించుట ,షెడ్యూల్ కులాలలోని వివిధ ఉపవర్గాల సామాజిక,ఆర్థిక, రాజకీయ, విద్యాపరంగా ఉన్న వెనుకబాటును పరిశీలన చేస్తుందన్నారు.

- తరువాయి 2లో..

# క్రీస్తు బోధనలు అందరికీ ఆచరణీయం

**సెమీ క్రిస్మస్ వేడుకల్లో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి,ఎమ్మెల్యే బడేటి చంటి**







**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏసుక్రీస్తు అందించిన శాంతి,ప్రేమ,దయ,ఐకమత్యం సందేశాన్ని ప్రతి ఒక్కరు ఆచరించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అన్నారు. కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వారి నేతృత్వంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం సెమీక్రిస్మస్,హై టీకార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి,ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధ కృష్ణయ్య (చంటి)తొలుత కేక్ కట్ చేసి క్రైస్తవులకు, చిన్నారులకుపంచి పెట్టారు.క్యాండిల్ వెలిగించి క్రిస్మస్ శుభాకాంక్షలు చెప్పారు. పలువురు చిన్నారులు శాంటాక్లాజ్ వేషధారణలతో అలరించారు. తొలుత రెవరండ్ వి.రతన్ రాజు,బిషప్‌జాన్ ఎస్డిరాజు, పాస్టర్లు విలియం, రంజిత్ క్రీస్తుజన్మ విశిష్టత, బోధనలు, క్రిస్మస్ పండుగ గురించి తెలియజేశారు. ఫాస్టర్ జయరాజ్ బైబిలు గ్రంథముపఠనం చేశారు. ప్రార్ధనలు, గీతాలు ఆలపించారు. అధికారులకు ఆశీర్వచనాలు అందించారు.ఈసందర్భంగా కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ క్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆచరణీయమన్నారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య(చంటి)మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా క్రిస్టియన్ సోదరుల అభివృద్ధి,

- తరువాయి 2లో..

# ఫిర్యాదుల పరిష్కారానికి
## అత్యంత ప్రాధాన్యత

- డివిజన్,మండల స్థాయిలో జరిగే వ్యవస్థకు ప్రత్యేక దృష్టి, సమయపాలన
- అధికారులకు జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి ఆదేశం






**భీమవరం,మేజర్‌న్యూస్ :** సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రజా ఫిర్యాదులు పరిష్కారవ్యవస్థ సమావేశ మందిరంలో జిల్లాలో వివిధ మండలాలు నుండి వచ్చిన ఫిర్యాదుదారులు నుండి జిల్లాకలెక్టరు చదలవాడ నాగరాణి, జిల్లాజాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్‌రెడ్డి సంయుక్తంగా అర్జీలను స్వీకరించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డివిజన్, మండల స్థాయిలోజరుగుచున్న పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని పరిశీలించి,అధికారులకు జిల్లా కలెక్టరు దిశానిర్దేశం చేసారు. డివిజన్, మండలాలకు వచ్చిన అర్జీలను శాశ్వత పరిష్కారంచూపాలనిజిల్లా కలెక్టరేటు కార్యాలయంకు అర్జీలు సంఖ్య తగ్గుతుందన్నారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేకదృష్టిపెట్టి త్వరిత గతిన పరిష్కరించాలని అన్నారు.

**147 అర్జీలు : వాటిలో కొన్ని సమస్యలు -** భీమవరం మున్సిపాలిటీ నరసయ్యఅగ్రహారం నివాసి. బైలాపాటి గొల్ల రామకృష్ణ. నేనుపూర్తి అంగవైకల్యంతో ఉన్నాను. బయటికి వెళ్లాలన్నా వేరొకరి సహాయంతో

- తరువాయి 2లో..

# మిస్సింగ్ హౌస్ హోల్డ్ సిటిజన్స్ డేటా జతచేసే ప్రక్రియ వేగవంతం చేయాలి

**మున్సిపల్ కమిషనర్లను, ఎంపీడీవోలను ఆదేశించిన జిల్లా కలెక్టర్**



**భీమవరం,మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి సోమవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గోకులం షెడ్ల నిర్మాణాల పురోగతి, మిస్సింగ్ సిటిజన్స్ హౌస్ హోల్డ్ డేటా ఎన్రోల్మెంట్, హౌస్ హోల్డ్ జియో ట్యాగింగ్, ప్రైమరీ అగ్రికల్చర్ క్రెడిట్, ఈ కేవైసీ, నూతన గృహప్రవేశాలు,సిసి రోడ్లనిర్మాణం, అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ వివిధ శాఖలు, ఇతర వెబ్సైట్‌ల ద్వారా సేకరించిన మిస్సింగ్ హౌస్ హోల్డ్ డేటా 1,60,778 ఉందని, వీటిలో ఇప్పటివరకు 29,412 వెరిఫై చేసి కేవలం 4,621 మాత్రమే నమోదు చేయడం జరిగిందని తెలిపారు. మిగతా మిస్సింగ్ డేటాను కూడా వెరిఫై చేసి త్వరితగతిన నమోదు పూర్తి చేయాలన్నారు. నమోదు ప్రగతిలో వెనుకబడిన మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలపై జిల్లా కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. గ్రామాల్లో ఉన్న అన్ని శాఖలకు సంబంధించిన మౌలిక వసతుల సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే ప్రైమరీ అగ్రికల్చర్ క్రెడిట్ సొసైటీస్ సంఘాల్లో సభ్యులుగా ఉన్న వారి డేటాను ఈకేవైసీ చేసి గ్రామ సచివాలయాల సిబ్బంది ద్వారా యాప్ లో నమోదు చేయాలని సూచించారు. అలాగే వివిధ సంక్షేమ పథకాలు అమలకు ఎన్.పి.సి.ఐ బ్యాంక్ ఎకౌంటు నమోదు నూరు శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. పల్లే పండుగలో చేపట్టిన గోకులం షెడ్లు నిర్మాణంలో వెనుకబడి ఉన్న మండలాలు పురోగతిని పెంచాలన్నారు. వీటికి సంబంధించి జిల్లాలో 900 పశువుల షెడ్ల నిర్మాణం లక్ష్యంగా రూ.18.58 కోట్లు మంజూరు కాగా, పనులు ప్రారంభించిన 358 షెడ్లు పూర్తి చేయాలని ఆదేశించారు. 668 హౌసింగ్ పేమెంట్లు సంబంధించి హౌసింగ్ డి ఇ లు, ఏ ఈ లు కమిటీ కంట్రోల్ టీంపై వర్కులు పరిశీలించి ఎంపీడీవోలు ద్వారా నాలుగు రోజుల్లో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. జిల్లాలో గ్రామాలు, వార్డుల్లో ఉన్న ప్రభుత్వ భవనాలు వార్డు అడ్మిన్లు, పంచాయతీ కార్యదర్శిలు ఆ భవనాలు లాగిన్ లో ఎక్కడ ఉన్నవి గుర్తించి ఫోటోతో సహా జి ఎస్ డబ్ల్యు ఎస్ మొబైల్ యాప్ లో అప్లోడ్ చేయించాలని ఎంపీడీవోలను, మునిసిపల్ కమిషనర్లను ఆదేశించారు. ఎన్‌పిసి ఐ బ్యాంకు లింకేజ్ అకౌంట్లు పూర్తి చేయాలన్నారు. హౌస్ ఓల్డ్ జియో ట్యాగింగ్ వేగవంతం చేసి పూర్తి చేయాలని చెప్పారు. పాఠశాలల్లో టాయిలెట్స్‌ను సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్లు పరిశీలన చేసి ఐ ఎం ఎం ఎస్ యాప్‌లో రిపోర్టును అప్లోడ్ చేయాలని తెలిపారు. డిసెంబరు నెలాఖరుకు ప్రభుత్వం పేదల కొరకు నిర్మించిన ఇళ్ల నూతన గృహప్రవేశాలు 3,159 టార్గెట్ కాగా 2,023 గృహములు మాత్రమే పూర్తి అయినవిఅని, మిగతా 1,136 గృహములను ఈ నెలాఖరికల్లా పూర్తిచేసి పేదలు గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని ఆ శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో చేపట్టినసీసీరోడ్లు యుద్ధప్రాతి పదికన పూర్తి చేయాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులును ఆదేశం చారు. సిసి రోడ్లు మొత్తం 358 పనులకు 98 పనులే పూర్తయినవని మిగతా 257 పనులను వచ్చే సంవత్సరం జనవరి 10వ తేది నాటికి నాణ్యత ప్రమాణాలు పాటించి పూర్తిచేయాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా గ్రామ వార్డు సచివాలయం అధికారి వై.దోసి రెడ్డి, డ్వామా పిడి డా.కే సిహెచ్ అప్పారావు, పంచాయతీరాజ్ ఎస్ ఎస్ఇ కె ఎస్ ఎస్ శ్రీనివాస్, హౌసింగ్ డిఇ హెడ్ క్వార్టర్ జి.పిచ్చయ్య,తదితరులు పాల్గొన్నారు.

# 'మెరుగైన పనితీరు దిశగా వ్యూహాత్మక విధానం'పై రాష్ట్రస్థాయి వర్క్‌షాప్

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** జెఎన్‌టియుకె ప్రాంగణంలో సోమవారం ఉదయం అలూమ్ని ఆడిటోరియం నందు యూనివర్శిటీ ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ (ఐక్యూఏసి) డైరెక్టరేట్ ఆధ్వర్యంలో డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మశీ కళాశాలల ప్రిన్సిపాల్స్ మరియు ఐక్యూఏసి కో–ఆర్డినేటర్లకు"నేషనల్ఇనిస్టిట్యూట్ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) ర్యాంకింగ్స్ 2025లో మెరుగైన పనితీరు దిశగా వ్యూహాత్మక విధానం" అను అంశంపై ఒకరోజు రాష్ట్రస్థాయి వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌నకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రఉన్నత విద్యామండలి (ఏపిఎస్‌సిహెచ్ఈ) వైస్ ఛైర్మన్ & క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ (క్యూఏసి) డైరెక్టర్ ప్రొ. కె.రామ్మోహన్‌రావు ముఖ్యఅతిథిగా విచ్చేయగా ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ. కె.వి.ఎస్.జి.మురళీకృష్ణ గౌరవ అతిథిగాను, ఏపిఎస్‌సిహెచ్ఈ అకడమిక్ ఆఫీసర్ జి.శ్రీరంగం మాథ్యూ, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ. వి.రవీంద్రనాథ్, ఓఎస్‌డి ప్రొ.డి.కోటేశ్వరరావు,మాజీఉపకులపతులుప్రొ. వి.ఎస్.ఎస్. కుమార్,ప్రొ.జి.వి.ఆర్.ప్రసాదరాజువేదికనలంకరించారు.ఈ సందర్భంగా ఏపిఎస్‌సిహెచ్ఈ వైస్ ఛైర్మన్ ప్రొ. కె.రామ్మోహన్‌రావు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం ఎన్ఐఆర్ఎఫ్ విద్యాసంస్థలకు ర్యాంకింగ్స్ ప్రకటిస్తుందని, దీన్ని ఒక అవకాశంగా మలచుకుని విద్యాసంస్థలలో మెరుగైన సదుపాయాలు కల్పించేలా తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఎన్ఐఆర్ఎఫ్ అనేది లీడర్‌షిప్ ప్రొఫెషన్‌కు ఒక పరీక్ష వంటిదని, ఇది విద్యాసంస్థ యొక్క నాణ్యతా ప్రమాణాలను ప్రతిబింబిస్తుందన్నారు. సాంకేతికత అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత తరుణంలో అధ్యాపకులకు మరియు విద్యార్థులకు అంతరం ఏర్పడుతుందని, దీన్ని అధిగమించేందుకు అధ్యాపకులు ప్రపంచంలోనిసాంకేతికమార్పులనుఅర్థం చేసుకోవాలన్నారు. రానున్న ఐదు సంవత్సరాలలో మన రాష్ట్రంలో 15 నుండి 20 వరకు విదేశీ విశ్వవిద్యాల యాలు ఏర్పాటుకానున్నాయని, అలాగే 20 ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు ఏర్పాటు కానున్నాయన్నారు. ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ. కె.వి.ఎస్.జి.మురళీకృష్ణ మాట్లాడుతూ ఒక అధ్యాపకునిగా ఉత్తమమైన బోధన అందించాలంటే చిన్న పిల్లాడి వలె నూతన అంశాన్ని తెలుసుకోవాలనే ఉత్సుకతను మరింత పెంపొందించుకోవాలన్నారు. వర్క్‌షాప్‌నకు హాజరైన ప్రిన్సిపాల్స్ మరియు ఐక్యూఏసి కో–ఆర్డినేటర్లు ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ పట్ల పూర్తిఅవగాహన కలిగితమ విద్యాసంస్థలకు మెరుగైన ర్యాంకులు సాధించేందుకు కృషిచేయాలన్నారు.ఈ కార్యక్రమం లో డైరెక్టర్‌లు, విభాగాధిపతులు, డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మశీ కళాశాలలకు చెందిన ప్రిన్సిపాల్స్, ఐక్యూఏసి కో–ఆర్డినేటర్‌లు పాల్గొన్నారు.

# విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న కూటమి ప్రభుత్వం

**– ఎమ్మెల్యే బడేటి చంటి**



**ఏలూరు,మేజర్‌న్యూస్:** గత వైసిపి ప్రభుత్వంలా ప్రచారార్భాటాలు లేకుండా కూటమి ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధన్యతనిస్తోందని ఎమ్మెల్యే బడేటి చంటి ఉద్ఘాటించారు. ఏలూరు కోటదిబ్బలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, హైస్కూల్ ప్లస్ ప్రాంగణంలో సోమవారం విద్యార్థినిలకు యూనిఫాం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే స్కూల్ ప్రాంగణంలోని శ్రీ సరస్వతీ దేవి విగ్రహానికి పూలమాలలు వేసి పూజాధికాలు నిర్వహించారు. టిడిపి నాయకురాలు తవ్వా అరుణకుమారి సౌజన్యంతో మొత్తం 60 మంది ఇంటర్ విద్యార్థినీలకు సమకూర్చిన యూనీఫాంను ఎమ్మెల్యే చంటి విద్యార్థినీలకు అందించారు. అలాగే పలు విభాగాల్లో ప్రతిభకనపరచిన వారికి స్మార్ట్ వాచ్ లను అందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ క్రమశిక్షణ కలిగిన విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు ఎంతో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుంటారని, గత వైసిపి ప్రభుత్వం హయాంలో ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. వాటన్నింటినీ దృష్టిలో పెట్టుకున్న కూటమి ప్రభుత్వాధినేతలు విద్య వ్యవస్థ సమూల మార్పునకు శ్రీకారం చుట్టారని అన్నారు.అందులో భాగంగానే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పోషక విలువలతో అందిస్తున్నామన్నారు. అలాగే విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పేరెంట్స్ కమిటీలకు కూడా అత్యధిత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందని ఆయన స్పష్టం చేశారు. అనంతరం స్కూల్ ఉపాధ్యాయులు ఎమ్మెల్యే కి వినతిపత్రాన్ని సమర్పించారు. బాలికల కళాశాలను కొనసాగించాలని కోరారు. అలాగే స్కూల్ ఓల్డ్ బిల్డింగ్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కో – ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, నగర ప్రముఖులు చక్కా రాజారావు, లక్కీ నరసింహారావు, ఎన్. సత్యనారాయణ, టి. శ్రీమన్నారాయణ, టి. హరినారాయణ, వి. శేషగిరి, మోహన్, టిడిపి నాయకులు మంచెం మైబాబు, స్కూల్ హెచ్ఎం ఎస్ శ్రీరామచంద్రమూర్తి, ఇన్‌ఛార్జ్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలు సత్వర పరిష్కారమే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

కుక్కునూరు మండలం సీతానగరంకు చెందిన కొయ్యల అశోక్ అర్జీనిస్తూ పాస్ బుక్కుల ఆధారంగా తన భూమిని చూపించాలని కోరారు. దెందులూరు మండలం శ్రీరామవరంకు చెందిన బొప్పన శ్రీనివాసరావు అర్జీనిస్తూ గుర్రమ్మకుంట చెరువు ఆక్రమణలకులోనై రైతులను ఇబ్బందికి గురిచేస్తున్నారని ఈవిషయంపై చర్యలు తీసుకోవాలని కోరారు.

లింగపాలెం మండలం రాయుడు పాలెంకు చెందిన వెంపాటి స్వాతి అర్జీనిస్తూ తమ భూమిని కొలిపించి సర్వేచేసి అప్పగించాలని కోరారు. జిల్లా కలెక్టర్ వారితోపాటు పిజిఆర్ఎస్‌లో పాల్గొన్న జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, కె.భాస్కరరావు, దేవికరాణి కూడా ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.

# 27న ఎస్సీ వర్గీకరణ ఏక సభ్య కమీషన్ ఏలూరు పర్యటన

మొదటిపేజీ తరువాయి

కమిషన్‌కు నివేదించే వ్యక్తులు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాకు చెందినవారు అయివుండాలన్నారు. తమ మెమోరాండం, వినతి పత్రాలను, పై రెండు అంశాలకు సంబంధించిన వాస్తవాలను తగు ధృవీకరణ ఒరిజినల్ పత్రాలతో ఈనెల 27వ తేదీ ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 లోపు ఏలూరు కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో సమర్పించవచ్చన్నారు.

# క్రీస్తు బోధనలు అందరికీ ఆచరణీయం

మొదటిపేజీ తరువాయి

సంక్షేమానికి రూ.150కోట్లు కూటమి ప్రభుత్వం కేటాయించి, క్రైస్తవుల సంక్షేమానికి,జెరుసలేముయాత్రకు, విదేశీవిద్యను అభ్యసించడానికి నిధులు కేటాయించిం దన్నారు. వాటిని క్రైస్తవక సోదరులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.క్రిస్మస్ పండుగతో ప్రతి ఇంటాశాంతి సౌభాగ్యాలు నెలకొనాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులకు ఆయన క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో కోఆప్షన్ మెంబర్ ఎస్‌యంఆర్ పెదబాబు,జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఎన్.ఎస్. కృపావరం,డిఆర్డిఏపిడిఆర్‌విజయరాజు, ఏపీఈపీ డీసీఎల్ ఎస్ఈ పి.సాల్మన్రాజు,జిల్లా ఉద్యాన శాఖాధికారి ఎస్. రామ్మోహన్, సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ శ్రీలక్ష్మి, ఆర్అండ్‌బి ఎస్ఈ జాన్‌మోషే,మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ నాగలింగా చారి, మైక్రో ఇరిగేషన్ పిడి రవికుమార్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి హబీబ్‌భాషా,డీఈవో వెంకట లక్ష్మమ్మ, పలువురు పాస్టర్లు, విద్యార్థిని విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత

మొదటిపేజీ తరువాయి

వెళ్ళవలసి వస్తుంది. దయచేసి మూడుచక్రాల స్కూటరు ఇప్పించ గలరు అని కోరారు. ఆకివీడు మండలం మందపాడు గ్రామ నివాసి. పెరుమాళ్ళ రామకృష్ణ. రహదారి ఆక్రమణకు గురిఅయ్యిచాలా ఇబ్బందులు పడుతు న్నాము. సర్వే చేయించి ఆక్రమణలను తొలగించండి. యలమంచిలి మండలం ఆర్యపేట గ్రామ నివాసి. తోటే సూర్యనారాయణ. బిల్డింగు నిర్మాణ పనిలో ఉండగా కరెంటుషాక్ తగిలిరెండుచేతులు పోయాయి. బ్రతుకు తెరువు లేదు.15 వేల రూపాయలు పెన్షను మంజూరు చేయాలని కోరారు. గణపవరం మండలం కేశవరం గ్రామ నివాసి. అలుగోలు సూరమ్మ. నేను ఒంటరి మహిళను ఏటువంటి ఆదాయము లేదు ఒంటరి మహిళ పింఛను మంజూరు చేయాలని కోరారు.

ఈకార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి,జిల్లా రెవిన్యూ అధికారి యం. వెంకటేశ్వర్లు, డియల్డివో వై.దోసిరెడ్డి, డ్వామా పిడి డా.కె.సి.హెచ్.అప్పారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన మార్కెట్ చట్టం ముసాయిదా కాపీలు దహనం




### – రైతు సంఘాలు, కార్మిక సంఘాల నిరసన

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన మార్కెట్ చట్టం ముసాయిదాను తక్షణం రద్దు చేయాలని, రైతు ఉద్యమం పై నిర్బంధ చర్యలు ఆపాలని, రైతు సంఘాలతో కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్చలు జరపాలని, రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లే వాల్ ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేస్తూ సంయుక్త కిసాన్ మోర్చా దేశ వ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా ఏలూరులో నిరసన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక పాత బస్టాండ్ సెంటర్‌లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద రైతు సంఘాలు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర నూతన వ్యవసాయ మార్కెట్ చట్టం ముసాయిదా కాపీలను దహనం చేసి కేంద్ర ప్రభుత్వ నిర్బంధ నిర్బంధ చర్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (అన్నే భవనం) రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (స్ఫూర్తి భవనం) రాష్ట్ర కార్యదర్శి దేగా ప్రభాకర్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోరండ్ల శ్రీనివాస్, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా నాయకులు రాజనాల రామ్మోహన రావు, ఏఐకేకే ఎస్ రాష్ట్ర అధ్యక్షులు డిహెచ్. రంగనాథం, రైతు కూలీ సంఘం (ఆంధ్ర ప్రదేశ్ ) రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్.కె.బాషా, బికేయంయు జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కె.విరమణ,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస డాంగే ,ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు ఎస్ సుందర రావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.సోమయ్య, ఐఎఫ్టియు జిల్లా కన్వీనర్ సాలి రాజశేఖర్ మాట్లాడారు. నూతన జాతీయ మార్కెట్ విధానం పేరుతో ఢిల్లీ రైతు ఉద్యమం ఫలితంగా రద్దు చేసిన మూడు వ్యవసాయ నల్ల చట్టాలను దొడ్డి దారిన అమలు చేసేందుకు కేంద్ర మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని విమర్శించారు. ఢిల్లీకి పాదయాత్ర చేస్తున్న రైతులపై అణిచివేత చర్యలు ఆపాలన్నారు. నోయిడా –గ్రేటర్ నోయిడా భూ హక్కుల కోసం పోరాటం చేస్తున్న రైతులను అరెస్టు చేసి జైల్లో నిర్బంధించడం తగదన్నారు. లక్నర్ జైల్లో ఉన్న రైతులను వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు, జిల్లా కమిటీ సభ్యులు ఘంటా పాపారావు, పాలేటి సుభాష్ చంద్రబోస్, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా కో కన్వీనర్ వెజ్జు శ్రీరామచంద్రమూర్తి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్.లక్ష్మణరావు, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు, ఏఐటియుసి జిల్లా నాయకులు పుప్పాల కనబాబు హేమ శంకర్ బి కే యం యు నాయకులు బుగ్గల ప్రభాకర్, యోహాన్, ఏ మూర్తి, ఆశీర్వాదం, కె వరప్రసాద్, కాంగ్రెస్ కిసాన్ సెల్ నాయకులు సాదే బాబా ప్రసాద్, తాళ్లూరి చక్రవర్తి, కె ఎస్ ఎన్ మూర్తి, సిఐటియు నాయకులు జె. గోపి, వైయస్ కనకారావు, చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ పిచ్చుక ఆదిశేషు, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు కే.రాఘవ, పౌర హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీమన్నారాయణ, ఆదివాసి భారత మహాసభ రాష్ట్ర కార్యదర్శి ఎం రామన్న, ఏఐకెఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కె.సుందర రావు,పివైఎల్ జిల్లా నాయకులు టి.బాబురావు,ముక్కారెడ్డి,పిఓడబ్ల్యు జిల్లా నాయకులు మల్లిక, లత,రామలక్ష్మి నడపల వరలక్ష్మి, పిడిఎస్ యు జిల్లా ప్రెసిడెంట్ కె.నాని, గోవిందరాజు,వీరినాయుడు,విజయ్, అన్నవరం ,లక్ష్మణరావు, పాతాళం అప్పారావు, పండు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# 26 నుంచి అంగన్వాడీ కేంద్రాల్లో ఆధార్ మొబైల్ క్యాంపులు



**భీమడోలు,మేజర్ న్యూస్ : భీమడోలు** మండల పరిధిలో ఈనెల 26వ తేదీ నుంచి 28వ తేదీ వరకు మూడు రోజులపాటు వివిధ అంగన్వాడీ కేంద్రాల్లో ఆధార్ మొబైల్ క్యాంపులు నిర్వహించనున్నట్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి తెలిపారు. దీనిలో భాగంగా గుండుగొలను గ్రామ సచివాలయం–1 మొబైల్ యూనిట్ ఆధ్వర్యంలో ఈ నెల 26, 27వ తేదీలలో గుండుగొలను నెంబర్ 1 అంగన్ వాడి కేంద్రంగా, 28వ తేదీన ఆగడాల లంక మెయిన్ అంగన్ వాడి కేంద్రంగా క్యాంపులను నిర్వహించనున్నామన్నారు.

పూళ్ళ గ్రామ సచివాలయం 1 మొబైల్ యూనిట్ ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీన కురెళ్ళగూడెం అంగన్ వాడి నెంబర్ 1 కేంద్రంగా, 27, 28వ తేదీలలో అంబరుపేట నెంబర్ 1 అంగన్ వాడీ కేంద్రంగా మొబైల్ క్యాంపు నిర్వహిస్తామన్నారు. భీమడోలు గ్రామ సచివాలయం నెంబర్ 1 మొబైల్ యూనిట్ ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీ నుంచి 28వ తేదీ వరకు అర్జావారిగూడెం ఆవాస ప్రాంతంలో గల నెంబర్ 1 అంగన్ వాడీ కేంద్రంగా మొబైల్ క్యాంపులు చేపట్టమన్నామన్నారు. ఆయా గ్రామ పంచాయితీల కార్యదర్శులు మొబైల్ క్యాంప్ వివరాలను టాం, టాం ద్వారా ఇతర మార్గాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేసి, సంబంధితులను చైతన్య పరచాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కోరారు.

# తూనికలు, కొలతలపై అవగాహన

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** తూనికలు కొలతలు శాఖ నిబంధనలు, చట్టాలపై వినియోగదారులు,వ్యాపారులు, అవగాహన కలిగియుండాలని తూనికలు, కొలతలు శాఖ ఉపనియంత్రకులు ఉప నియంత్రకులు బి.వి. హరిప్రసాద్ తెలిపారు. జాతీయ వినియోగదారుల వారోత్సవాల్లో భాగంగా ఈనెల 18 నుండి 24వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఇందులో భాగంగా సోమవారం స్థానిక కెపిడిటి హైస్కూల్లో తూనికలు కొలతల యొక్క వినియోగం, రైతు బజార్, చికెన్, మటన్ ,కిరాణా షాపులలో వివిధ వ్యాపారస్తులు వివిధ రకములైన జరిగే మోసాలపైఅవగాహన కల్పిస్తూ అవగాహన సదస్సు నిర్వహిం చారు.ఈ సందర్భంగా లీగల్ మెట్రాలజీశాఖ వారు విద్యార్థులకు తూనికలు కొలతలలో జరిగే వివిధ మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎలక్ట్రానిక్ కాటాలలో మోసంపై వివరిస్తూ తమ దగ్గర ఉన్న సెల్ ఫోన్ ని ఉపయోగించి దాని బరువు తెలుసుకొని, అనుమానం ఉన్న కాటాపై ఉంచినచో తప్పుడు తూనికలను ఏ విధంగా గుర్తించవచ్చు వివరించారు. బంగారం కొనుగోలు చేయనప్పుడు బిల్లులో దాని బరువు,రాళ్ల బరువు విడిగా ఉండే టట్లు చూసుకోవాలని సూచించారు. దాని స్వచ్ఛతను పొందుపరచాలని వివరించారు. పెట్రోల్ పంప్ లో వినియోగదారులు పెట్రోల్ కొట్టించుకునేటప్పుడు మీటర్ రీడింగ్ విధిగా



జీరో నుంచి మొదలవుతుందో లేదో చూసుకోవాలి, ఏదైనా అనుమానం ఉన్నచో పెట్రోల్ పంప్ డీలర్ వద్ద ఉన్న ఐదు లీటర్ల కొలమానంపై సరి చేసుకొనవచ్చును. ఎమ్మార్పీ ధర కంటే ఎవరు ఎక్కువ అమ్మకూడదని వారికి వివరించారు. కార్యక్రమంలో సంయుక్త నియంత్రకులు సుధాకర్, సహాయనియంత్రకులు సాయి రామ్ ,పరిశీలకులు ప్రశాంత్ , కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీ నేత రేవూరి కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు



**ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు రేవూరి వెంకటేశ్వరరావు ఇటీవల గుండెపోటుతో మరణించిన విషయం తెలిసి సోమవారం ఉదయం వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి మీ కుటుంబానికి మన తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని ధైర్యం చెప్పి ఓదార్చిన సత్యసాయి సేవా ట్రస్ట్ కో ఆర్డినేటర్ చెలికాని సోంబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు సుంకవల్లి బ్రహ్మయ్య, ఘంటా నాని, ఇమ్మడి రత్నాజీ,మాజీ సర్పంచులు దొప్పసాని సిద్దిరాజు, కొణతం నరసింహ స్వామి, కూనపాము రామారావు, రాచప్రోలు బాలరాజు, తదితర కూటమి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### రైతు దినోత్సవం సందర్భంగా జేబీరా విద్యార్థుల ప్రదర్శన



**నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్:** రైతు దినోత్సవం సందర్భంగా మండలంలోని సీతారాంపురంలో గల జేబీ రా విద్యాసంస్థల విద్యార్థులుప్రదర్శన నిర్వహించారు.సహజ సిద్ధముగా విద్యాసంస్థలో పండించిన కాయగూరలు, ఆకుకూరలు ఈ ప్రదర్శనలో ఉంచారు. సోమవారం జరిగినఈ కార్యక్రమం సందర్భంగా విద్యాసంస్థల డైరెక్టర్ పిన్నీ బీరా మాట్లాడుతూరాత్రి పగలుకష్టపడి రైతులు ఎన్నో పంటలు పండిస్తారు అని దేశవ్యాప్తంగా జరుపుకునే ఈ రైతు దినోత్సవంలో వారిని ప్రోత్సాహించేందుకు ప్రదర్శన చేసినట్లు తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులు తీవ్ర నష్టపోతున్నారని, సహజ సిద్ధముగా పండించిన కాయగూరలను వాడుకుని రైతుకు సహకారం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలోశారా,బాలాజీ,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### ఎన్జీవోల క్యాలెండర్ ఆవిష్కరించిన ఆర్డీవో



**నరసాపురం,మేజర్ న్యూస్ :**ఎన్జీవో ఉద్యోగుల క్యాలెండర్‌ను సోమవారం ఆర్డీవో దాసి రాజుఆవిష్కరించారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం డివిజన్ స్థాయి అధ్యక్షులు మామిళ్ళ రామ సుబ్బారావు, కార్యదర్శి కే రమేష్ రెడ్డి, ట్రెజరర్ ఎం రాజేష్ చంద్ర తదితర ఎన్జీవో నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

### రైతు బాంధవుడి అంత్యక్రియల్లో పాల్గొన్న ప్రముఖులు



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్:** రైతు బాంధవుడు, మాజీ ఎమ్మెల్యే బందారు మాధవ నాయుడు తండ్రి బందారు ప్రతాప్ నాయుడు అంత్యక్రియలు సోమవారం మండలంలోని వారి స్వగ్రామం సరిపల్లి గ్రామంలో నిర్వహించారు.మాధవ నాయుడు తలకొరివి పెట్టారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఎంఏ షరీఫ్, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొ త్తపల్లి సుబ్బారాయుడు, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు, బల్ల వెంకటేశ్వరరావు, వాతాడి ఉమామహేశ్వరరావు, గుగ్గిలోపు మురళి, కుక్కల మీరయ్యతదితరులు పాల్గొన్నారు.

# దుక్కి లేకుండా నేరుగా విత్తే పద్ధతిలో మొక్కజొన్న





## – సాగును ప్రోత్సహిస్తున్న నూజివీడు సీడ్స్

**పెదవేగి,మేజర్‌న్యూస్:** పెదవేగి మండలం, వంగూరులో మొక్క జొన్న సాగు గురించి అవగాహన సదస్సు జరిగింది. ఆచార్య ఎన్‌జి రంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీకి చెందిన రిటైర్డ్ శాస్త్రవేత్త డాక్టర్ బి.రోశయ్య ఈ సదస్సులో పాల్గొని రైతులకు విలువైన సమాచారం,అవగాహన, సూచనలు అందించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా నేరుగా విత్తే పద్ధతి ద్వారా రైతులకు ఖర్చు తక్కువ, అధిక దిగుబడి సాధించవచ్చు అని తెలియచేసారు. వ్యవసాయ రంగంలో ఐదు దశాబ్దాల పరిశోధన అనుభవం కలిగి, అగ్రగామిగా ఉన్న నూజివీడు సీడ్స్, గోదావరి డెల్టాలో వరి బీడు భూముల్లో దుక్కి లేకుండా నేరుగా విత్తే పద్ధతిలో (జీరో టిల్లేజ్) మొక్కజొన్న సాగును చేయటంలో రైతులకు అవగాహన కల్పించే దిశగా ఒక ముఖ్యమైన అడుగువేసింది.వంగూరు గ్రామంలో జరిగినఈ కార్యక్రమంలో 100 మంది పైగా రైతులు పాల్గొని విజయవంతం చేసారు.

**– అధిక దిగుబడినిచ్చే హైబ్రిడ్: ఎన్ఎంహెచ్–8352 విన్నర్ –**

ఎన్ఎంహెచ్–8352 విన్నర్ వంటి అధిక దిగుబడినిచ్చే మొక్కజొన్న హైబ్రిడ్‌లను ప్రవేశపెట్టడంతో, ఈ ప్రాంతంలోని రైతులు మొక్కజొన్న పంటను అధిక దిగుబడిని పొందుతున్నారు. ఇది ఎకరాకు 40 క్వింటాళ్ల వరకు వస్తుంది. మార్కెట్‌లో అనుకూలమైన ధరలతో కలిపి, ప్రస్తుతం క్వింటాల్‌కు రూ. 2,500, మొక్కజొన్న ఎకరాకు రూ.1లక్ష వరకు ఆదాయాన్ని అందించే అధిక–విలువైన పంటగా భావించవచ్చు.

**– వరి నుండి మొక్కజొన్న పంట మార్పిడి ప్రయోజనాలు –**

నూజివీడు సీడ్స్ వరి–వరి చక్రం కంటే వరి–మొక్కజొన్న పంట మార్పిడిని అవలంబించడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలియచేసింది. ఈ భూసారానికి అనుకూలంగా నీటి వినియోగాన్ని తగ్గించడమే కాకుండా స్థిరమైన వ్యవసాయానికి దోహదం చేస్తుంది. భారత ప్రభుత్వం ఇథనాల్ విధానం మొక్కజొన్న డిమాండ్‌ను మరింతగా పెంచింది.

**జీరో టిల్లేజ్: గేమ్–ఛేంజర్ ..** తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లాల్లోని మెట్ట ప్రాంతాలలో మొక్కజొన్న సాగు అనేక సంవత్సరాలుగా ప్రబలంగా ఉన్నప్పటికీ దుక్కి లేకుండా నేరుగా విత్తే పద్ధతి (జీరో టిల్లేజ్) పద్ధతులపై అవగాహన తక్కువగానే ఉంది. జీరో టిల్లేజ్ వలన భూమిని దుక్కి చేయవలసిన అవసరం లేకుండా రైతులకు సమయం మరియు ఖర్చులు రెండింటినీ ఆదా చేస్తుంది. ఈ కార్యక్రమంలో నూజివీడు సీడ్స్ లిమిటెడ్ తరుపున భాస్కర్, రీజినల్ మేనేజర్, శ్రీనివాస్, టెర్రటరీ మేనేజర్, భరత్ రెడ్డి, జోనల్ సేల్స్ ఎనబుల్మెంట్ మేనేజర్, ఇతర మార్కెటింగ్ సిబ్బంది డిస్ట్రిబ్యూటర్స్ పాల్గొన్నారు.

# గడువులోగా సమస్యలు పరిష్కరించాలి : ఆర్డీవో దాసిరాజు



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీ కోసం) కార్యక్రమంలో అర్జీదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులను నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆర్డీవో దాసిరాజు ఆదేశించారు.సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన మీ కోసం కార్యక్రమంలో నరసాపురం రెవెన్యూ డివిజన్ పరిధిలో 34ఫిర్యాదులు అర్జీదారుల నుంచి స్వీకరించినట్లు ఆర్డీఓ తెలిపారు. ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిర్యాదుదారుల నుంచి స్వీకరించిన అర్జీలను తొందరగా పరిష్కరించేందుకు కృషి చేయాలని, ఫిర్యాదులపైలోతుగా విచారణ చేసి పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ లోనివివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# రాయలంలోని ప్రతి ఇంటికి కుళాయి





## – రూ 40 లక్షలతో రెండు మైక్రో పిల్టర్ వాటర్ ట్యాంకులు
## – రూ 12 లక్షలతో పార్క్, రూ 17.60 లక్షలతో సిసి రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు

**భీమవరం,మేజర్‌న్యూస్ :** రాయలం గ్రామంలో ఇక ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి వేయిస్తామని, ఇప్పటికే రూ 40 లక్షలతో రెండు మైక్రో పిల్టర్ వాటర్ ట్యాంకులు ప్రారంభించామని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు.భీమవరం నియోజకవర్గం రాయలంగ్రామంలో రూ.40 లక్షలతో రెండు మైక్రో పిల్టర్ వాటర్ ట్యాంకులు, రూ.12 లక్షలతో పార్క్, రూ 17.60లక్షలతో సిసిరోడ్డును ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించి మాట్లాడారు. రాయలం గ్రామమంటేనే బంగారమని, మోడరన్ ప్రాంతంగా ఈ గ్రామం ఎంతో అభివృద్ధి చేశామని, ఇక నుంచి స్వచ్ఛమైన తాగునీరును అందిస్తామని అన్నారు.భీమవరం నియోజకవర్గం రాయలంలో సుమారు రూ 80 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించామని అన్నారు. కూటమి హయంలో అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నామని, రాయలంలోని శివారు ప్రాంతానికి కూడా మైక్రో పిల్టర్‌లతో సుద్దిచేసిన స్వచ్ఛమైన తాగునీరును అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు కోళ్ల నాగేశ్వరరావు, పొత్తూరి బాపిరాజు, రాయలం జనరల్ సెక్రటరీ పత్తి హరివర్ధన్, రాయలం ఇన్‌ఛార్జ్,టౌన్‌హాల్ అధ్యక్షులు కోళ్ల రామచంద్రరావు (అబ్బులు), యర్రంశెట్టి శివకృష్ణ, ఇందుకూరి రామలింగరాజు, చెరుకువాడ సతీష్, కోళ్ల సీతారామయ్య, కోళ్ల ఫణి, కోళ్ల నాగబాబు, వబిలిశెట్టి రామకృష్ణ, వీరమల్లు శ్రీను, దారబత్తుల నాగ శ్రీనివాస్, గ్యాస్ శ్రీను,కొప్పినిడి భాస్కరరావు, చినమిల్లి అబ్బులు, కొమ్ముదు హేమంత్, తోట శ్రీను,తోట నాగు, మెల్ల ప్రవీణ్, వీర మహిళలు చినమిల్లి వల్లి, చినమిల్లి ప్రతిభ, యదాల అనూష,వాసంశెట్టి పూర్ణిమ, చందనపు తులసి, విజయ, భవాని, పావని జనసేన, టీడీపి బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహనను కలిగి ఉండాలి : జిల్లా ఎస్పి





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్,అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్ర రావు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ పబ్లిక్ గ్రీవెన్స్ (రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి ఫిర్యాదిదారులు వచ్చి ఇచ్చిన ఆర్జిలలో ఎక్కువగా భూ తగాదాలు,వివాహ సంబంధమైన విషయాల పై ఎస్పీకి ఇచ్చరు. పబ్లిక్ గ్రీవెన్స్లుకు వచ్చిన వృద్ధులు వికలాంగులను గమనించిన జిల్లా ఎస్పీ వారి వద్దకు వెళ్లి వారి సమస్యలను గురించి అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు ఇచ్చరు. పబ్లిక్ గ్రీవెన్స్ కు మహిళా ఫిర్యాదు దారులు చిన్నపిల్లలతో రావడానికి గమనించి జిల్లా ఎస్పీ చిన్న పిల్లలకు స్వీట్స్,బిస్కట్ లను అందించారు. పబ్లిక్ గ్రీవెన్స్ లోకి వచ్చినటువంటి ఏలూరు సైబర్ సెల్ సిబ్బందితో సైబర్ నేరాలపై అవగాహనను కలిగి ఉండాలని, బ్యాంక్ ఫ్రాడ్ డిజిటల్ అరెస్ట్ బహుమతులు వచ్చాయని చెప్పి మోసగించే మోసగాళ్ల పట్ల , సెల్ ఫోన్ లలో ఏపీకే యాప్ ద్వారా చేసే మోసాలను గురించి ప్రజలకు అవగాహనను కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ ఢిల్లీ ముంబై కలకత్తా చెన్నై లో నుండి సిబిఐ ఈడి అధికారులు అని చెప్పి ఫోన్లు చేసి మీరు సైబర్ నేరాలకు పాల్పడ్డారని చెప్పి బెదిరించి మీపై కేసును పలానా పోలీస్ స్టేషన్లో నమోదు చేశాం అని చెప్పి సదరు కేసులో మీ పేరును తొలగించాలి అని అంటే మీరు డబ్బులు చెల్లించాలని చెప్పి వచ్చే అనుమానాస్పద కాల్స్,సందేశాలపై %ఎఎవతీ–ఎతీఱఎవ.స్త్రశీజ.ఱఅ% లో తక్షణమే ఫిర్యాదు చేయండి. ఈ కార్యక్రమానికి వచ్చిన సుమారు 47 ఫిర్యాదులు అన్నింటి పై సత్వరమే చట్ట ప్రకారం ఫిర్యాదిదారులు సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులతో ఎస్పీ ఫోన్‌లో మాటలాడి అధికారులకు తెలియచేశారు.

## 5న విజయవాడలో 'హైందవ శంఖారావం'

**– విశ్వహిందూ పరిషత్ జాతీయ కార్యదర్శి యక్కలి రాఘవులు**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** తిరుమల లడ్డూ వివాదం, ఆలయాలపై దాడుల ఘటనలు, దేవాలయాల్లో ఉద్యోగాలు చేస్తున్న అన్యమతస్తుల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలంటే హిందూ దేవాలయాల నిర్వహణను హిందూ సమాజానికే అప్పగించాలనే డిమాండ్‌తో హైందవ శంఖారావం సభ నిర్వహిస్తున్నట్లు విశ్వహిందూ పరిషత్ జాతీయ కార్యదర్శి యక్కలి రాఘవులు అన్నారు. ఏలూరులో మాజీ ఎమ్మెల్యే, బిజెపి నాయకులు అంబికా కృష్ణ నివాసంలో ఆర్యవైశ్య ప్రముఖులు,వ్యాపారులతో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. హిందూ సమాజం ఆకాంక్షలను వ్యక్తీకరించేందుకే జనవరి 5న 'హైందవ శంఖారావం' పేరిట విజయవాడలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నందున పెద్ద ఎత్తున వ్యాపారులు, ఆర్యవైశ్యులు తరలి రావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు వబిలిశెట్టి శ్రీ వెంకటేశ్వర్లు,బిజేపి నాయకులు అంబిక కృష్ణ, హైందవ శంఖారావం జిల్లా కన్వీనర్ సూర్య ప్రకాష్, కో కన్వీనర్ మేడిశెట్టి పాములు, జిల్లా నిధి సేకరణ్ ప్రముఖ్ కృష్ణ ప్రసాద్, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు కాకి సురేష్ కుమార్, పలువురు ఆర్యవైశ్యులు ప్రముఖులు, వ్యాపారులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన జీవనానికి పకృతి వ్యవసాయం దోహదం





**– కలెక్టరేట్ నందు పకృతి వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకం స్టాల్**

**భీమవరం,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టరేటు ప్రాంగణంలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పకృతి వ్యవసాయ ఆర్గానిక్ ఉత్పత్తులు,వనరులు విక్రయ కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి,జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు. తొలి కొనుగోలు దారులుగా జిల్లా కలెక్టరు, రెండవ కొనుగోలు దారులుగా జిల్లా జాయింటు కలెక్టరు కొనుగోలు చేసి స్టాల్ ఏర్పాటుచేసిన రైతులను అభినందించారు. జిల్లాలో 14 మంది రైతులు తీసుకువచ్చిన వివిధ రకాలు కూరగాయలు, ఆర్ యన్ ఆర్ ( షుగర్ లెస్), నవరా, కుచిపడాలియా, సిద్ధి సన్నాయి, చిట్టిముత్యాలు, సాంబమసూరి, రత్నం చోడి, కులాకార్ 8 రకాల బియ్యాన్ని, పసుపు, కారం, వివిధ రకాల కూరగాయలు, పళ్ళు తదితరాలను జిల్లా కలెక్టరు, జిల్లా జాయింటు కలెక్టరు నిశితంగా పరిశీలించి రైతులు నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పకృతి వ్యవసాయ (ఆర్గానిక్) ఉత్పత్తులను ప్రతి కుటుంబం వినియోగించుకుని ఆరోగ్యమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు అడుగులు వేయాలన్నారు. రైతులు బాగుంటేనే దేశం, రాష్ట్రాలు బాగుంటాయని అన్నారు. ప్రపంచ ప్రజలకు ఆకలి తీర్చేందుకు నిరంతరం శ్రమిస్తున్న రైతు సోదర, సోదరిమణులకు అందరికీ జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు జిల్లా కలెక్టరు, జిల్లా జాయింట్ కలెక్టరు తెలిపారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టరేటు ప్రాంగణంలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు,విక్రయ కేంద్రం ఏర్పాటు చేసుకోవడం శుభ పరిణామం అన్నారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేటు ప్రాంగణంలో విక్రయ కేంద్రం ఏర్పాటు చేయాలని, జిల్లా కలెక్టరేటు అధికారులు సిబ్బందికి,వివిధ గ్రామాల నుండి వచ్చే అర్జీదారులు కొనుక్కునే అవకాశం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి యం.వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వర రావు, జిల్లా పకృతి వ్యవసాయ ఉత్పత్తుల జిల్లా ప్రాజెక్టు మేనేజరు వై.నూక రాజు, జిల్లా కోఆర్డినేటరు యం.అరుణ కుమారి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# 9 మందికి సిఎం సహాయ నిధి రూ.9,42,611 చెక్కులు పంపిణీ



**పెనుమంట్ర,మేజర్ న్యూస్:** ఆచంట నియోజకవర్గంలో దారిద్ర రేఖకు దిగువనున్న పేద వర్గాలకు సంబంధించి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన 9 మందికి రూ.9,42,611 బాధితులకు మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ చెక్కులు అందజేశారు.

పెనుమంట్ర మండలానికి చెందిన పడాల మాణిక్యం1,22,323 రూపాయలు ఓడూరు కి చెందిన వి.లక్ష్మి1,54,346 రూపాయ లు, వెలగలేరుకు చెందిన పడాల సూర్యనారాయణ రెడ్డి45,000 ,ఆచంట మండలం కొడమంచిలికి చెందిన నున్నబోయిన నాగరాజు80,967, నెక్కంటి సూర్య కుమారి 2,92, 054 రూపాయలు, బండారు సుబ్రహ్మణ్యం బలం వారి పాలెం3,19551, ఆచంట వేమవరం వేలిచేటి సూర్యనారాయణ 180413, కవిటంక చెందినచింతాడ నిరూపమ,3,26., 864, చిన్నమల్లానికి చెందిన గుడాల లక్ష్మికి1,00,880 చెక్కులను ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అందజేశారు,

ఈకార్యక్రమంలో ఆలమూరు నీటి సంఘం ఉపాధ్యక్షులు తేతలి వెంకటరామరెడ్డి, బాలం రమణ, మాజీ సర్పంచ్ సత్యనారాయణ మూర్తి, ఆలమూరు నీటి సంఘం అధ్యక్షులు ఇందుకురి వెంకట నరసింహ రాజు,( చెరుకువాడ రాజు) తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికీ పథకాలు

**– పెనుగొండ ప్రజా దర్బార్ సభలో ధ్వజమెత్తిన పితాని**



**పెనుగొండ, మేజర్ న్యూస్ :**పెనుగొండ గ్రామపంచాయతీ లో సోమవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో మాజీ మంత్రి ప్రస్తుత ఆచంట నియోజకవర్గం శాసనసభ్యులు పితాని సత్యనారాయణ పాల్గొని నేరుగా ప్రజల నుండి అర్జీలుస్వీకరించే కార్యక్రమం పెనుగొండ, గ్రామపంచాయతీ సర్పంచ్ నక్క శ్యామల సోని శాస్త్రి ఆధ్వర్యంలో స్వయంగా వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా నిర్వహించిన ప్రజాదర్బార్లో, ఎమ్మెల్యేపితాని మాట్లాడుతూ, ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజలు గత ప్రభుత్వంలో జరిగిన విషయాలను వివరించారు. తదుపరి ప్రజా దర్బార్లో పలు కీలక అంశాలపై ధ్వజమెత్తారు.

గత వైసిపి ప్రభుత్వలో రాక్షస పాలన వల్ల ప్రజలకు నీడ కరువైందని పెనుగొండ గ్రామపంచాయతీ సర్పంచ్ పలు అభివృద్ధి కార్యక్రమలకు శ్రీకారం చుడితే గత వైసిపి మాజీ ఎమ్మెల్యే రంగనాథరాజు గ్రామ అభివృద్ధికి అడ్డు పడ్డ చరిత్ర వైసిపి ప్రభుత్వానికి దక్కుతుందని ధ్వజమెత్తారు. జగనన్న కాలనీ స్థల పట్టాలు 50 వేలు నుంచి 70 రూపాయల వరకుఅమ్ముకున్న పాలన ఏదైనా ఉంది అంటే అది వైసీపీ ప్రభుత్వ పాలన మాత్రమే అని విమర్శించారు.

ఈ ప్రజా దర్బార్ వేదికపై రైతు భూ సమస్యలపై, రేషన్ కార్డులు అర్హులైన వారికి, పెన్షన్లు కూడా సత్వరమే మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టాలని అర్హులైన వారందరికీ వికలాంగులకు వితంతువులకు, పెన్షన్లు అలాగే ఇంటి స్థలం లేని అర్హులైన వారికి ఇల్లా స్థలాలను కూడా వెంటనే మంజూరు చేసే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో. పెనుగొండ గ్రామ సర్పంచ్ నక్క శ్యామల సోని మండల పరిషత్ అధికారి టి సూర్యనారాయణ మూర్తి ఉప సర్పంచ్ టిడిపి సీనియర్ నాయకులు వేంద్ర రాము పులిగోరు రవికుమార్ కటిక రెడ్డి నానాజీ వెంద్ర రవి (అడ్వకేట్ ) కట్ట గణేష్ జనసేన పార్టీ నాయకులు బిజెపి పార్టీ నాయకులు అధికారులు ఏఎన్ఎం ఆశా వర్కర్లు ప్రజలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**ద్వారకాతిరుమల,మేజర్న్యూస్:** మండలంలోని యమ్ నాగులపల్లి గ్రామంలో సోమ వారం ఉదయం సెమి కృష్ణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సిఓపిఓబ్యు లా,సూప ర్వైజర్ మణి హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని మతాలు సారాంశం ఒకటేనని ఎవరిని ఎవరు బాధ పెట్టకుండా తోటి వారికి సహాయపడటం వంటి లక్షణాలు అందరూ కలిగి ఉండాలని మన పండగలు బోధించే మంచిని అందరూ గ్రహించాలని అన్నారు.కేకును కట్ చేసి పిల్లలకు పంచారు. ఈ క్రమంలో ఎం నాగులపల్లి పంచాయతీ ఆశా వర్కర్లు తులసి, స్వర్ణలత, లక్ష్మి, సుజాత, గోవాడ జ్యోతి,పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



**పెదపాడు,మేజర్ న్యూస్ :** పెదపాడు మండలం జిల్లా పరిషత్ హై స్కూల్ అప్పనవీడు నందు ప్రధానోపాధ్యాయులు తోట పుష్పావతి అధ్యక్షతన జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగాప్రధానోపాధ్యాయులు రామానుజన్ చిత్రపటానికి పుష్ప మాల వేసి నివాళులర్పించారు భారతదేశం గర్వించదగిన గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ అని, ఆయన గణిత శాస్త్రానికి చేసిన సేవలు ఎనలేనివని జయంతి వేడుకల సందర్భంగా విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని పుష్పవతి సూచించారు గణిత ఉపాధ్యాయులు ఏ విజయ సారథి, ఎస్ బాబి విద్యార్థులు గణితం నేర్చుకోవడం ద్వారా వేగము,కచ్చితత్వం పెరుగుతాయని ప్రతి ఒక్కరూ గణితం పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని విద్యార్థులకు వివరించారు.

# శ్రీ చైతన్యలో కిసాన్ దివస్ వేడుకలు



**చింతలపూడి,మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో కిసాన్ దివస్ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.సురేష్ వెల్లడించారు. దేశాన్ని శక్తివంతం చేసే అన్నదాత రైతన్నలకు ప్రతి పౌరుడు చేయూతనివ్వాలి. ఆదరించాలి, గౌరవించాలి, సన్మానించాలి. ఎందుకంటే "రైతన్న దేశానికి వెన్నుముక– అతను లేనిదే దేశానికి లేదు అన్నమిక" అంటూ అన్నదాత కృషిని ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఆదర్శ రైతుగా పేరుపొందిన నరసింహారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు .ఆయన వ్యవసాయంలో వివిధ పద్ధతులు వాటి ఆధునికీకరణ తద్వారా సాధించే విజయాలు, రసాయనిక ఎరువుల స్థానంలో సేంద్రీయ ఎరువుల వాడకం, అలాగే ప్రకృతి వ్యవసాయం వల్ల లాభాలు మొదలైన అనేక విషయాలు వివరించి ,విద్యార్థులకు వ్యవసాయం పట్ల అవగాహన ,దాని ఆవశ్యకత వివరించారు."శ్రమైక జీవన సౌంద ర్యానికి ఖరీదు కట్టే షరాబులేడు" అంటూ మహాకవి శ్రీశ్రీ అన్న మాటలను జ్ఞాపకం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు వివిధ రైతన్నల వేషధారణలతో అలరించారు. విద్యార్థులందరూ తాము రైతన్నలకు మద్దతు ఇస్తామని రైతన్న దేశానికి వెన్నెముక అని "జై జవాన్ ! జై కిసాన్" అంటూ నినాదించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం పార్థసారథి, ఆర్.ఐ ఉదయభాస్కర్, కో–ఆర్డినేటర్ వెంకటేశ్వర రావు,ఏ.వో రవీంద్ర, డీన్ మధుబాబు, ప్రైమరీ ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ టీచర్స్లు రాజేశ్వరి, ఝాన్సి, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అన్నార్తులకు అండగా అన్న క్యాంటీన్లు





**ఏలూరు,మేజర్ న్యూస్ :** పేదల ఆకలితీర్చేందుకు అన్న క్యాంటీన్లు మళ్లీ తెరుచుకుని అన్నార్తులకు అండగా ఉండడంపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన అనంతరం రాష్ట్ర ప్రభుత్వం పునః ప్రారంభించిన అన్న క్యాంటీన్లు అందుబాటులోకి రావడంతో పేద, సామాన్య తరగతి ప్రజల్లో సంతోషం వ్యక్తమవుతున్నది. పేదలకు మూడుపూటలా నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించే బాధ్యతను అక్షయపాత్ర ఫౌండేషన్ వంటశాలకు అప్పగించింది. ప్రస్తుతం ఏలూరు నగరంలో ఇండోర్ స్టేడియం,ఆర్.ఆర్. పేట,తంగెళ్లమూడి,రామకోటి ప్రాంతాల్లో అందుబాటులోకి వచ్చిన అన్న క్యాంటీన్లు పేద, సామాన్య ప్రజలతో కళకళలాడుతున్నాయి. పేద ప్రజల కడుపునింపుతున్న అన్న క్యాంటీన్లకు పూట పూటకు ప్రజాదరణ పెరుగుతూ ప్రజల నుండి మంచి స్పందన లభిస్తోంది.అన్న క్యాంటీన్‌లో ఉదయం 7.30 గంటల నుంచి రూ. ఉ.10 గంటల వరకు అల్పాహారం, మధ్యాహ్నం 12.30 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు భోజనం, తిరిగి రాత్రి 7.30 గంటల నుంచి 9.30 గంటల వరకు రాత్రిపూట భోజనం వడ్డిస్తున్నారు.ప్రతి అన్న క్యాంటీన్‌లో ఉదయం పూట అల్పాహారం సుమారు 200 మందికి అందిస్తుండగా మధ్యాహ్నం 300 మందికి, రాత్రిపూట 300 మందికి భోజనాలు వడ్డిస్తున్నారు. ఒకొక్కరికి మూడు పూటలా భోజనం ఖర్చు రూ.90లు కాగా ఇందులో రూ.15లు వసూలు చేస్తూ మిగిలి రూ.75లు ప్రభుత్వం సబ్సీడిగా అందిస్తోంది. కాగా భీమడోలు మండలం, ఆగడాలలంకకు చెందిన సైదు జ్యోతి మాట్లాడుతూ ఏలూరులో వైద్య చికిత్సకోసం వచ్చానని అన్నా క్యాంటీన్‌లో రుచికరమైన భోజనం చేశామన్నారు. ద్వారకాతిరుమల మండలం,సత్తెనగూడెం గ్రామానికి చెందిన 64 సంవత్సరాల రాజప్రోలు సుగుణరావు అన్న క్యాంటీన్లో భోజనం చాలా బాగుందని, అన్నము, సొరకాయ- క్యారెట్ సాంబారు వేశారని, పెరుగు, నిమ్మకాయ పచ్చడి అంతా రుచికరంగా ఉన్నాయని చెప్పారు. ద్వారకాతిరుమల మండలం, కోడిగూడెం గ్రామానికి చెందిన డొక్కు రత్నం మాట్లాడుతూ అన్న క్యాంటీన్ల వల్ల పేదవారికి మేలు జరుగుతుందన్నారు. కూలిపనులు, చిరువ్యాపారస్తులకు అంతోఇంతో దీనిమూలంగా డబ్బులు కూడా ఆదాఅవుతుందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం చాలా పనిచేస్తుందని ఆమె అన్నారు. కరప సత్యనారాయణ,వరలక్ష్మి దంపతులు కామవరపుకోట మండలం, తడికెలపూడి గ్రామం నుంచి ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తమ బంధువును పరామర్శించడానికి రావడం జరిగింది.ఈ సందర్భంగా ఏలూరు కలెక్టరేట్ సమీపంలోని అన్న క్యాంటీన్‌లో మధ్యాహ్నం పూట వైట్ రైస్, కూర, పప్పుసాంబారు,పెరుగు,పచ్చడితో కేవలం రూ. 5లకే అందిస్తున్నారని తెలిసి అక్కడికి వెళ్లి భోజనం చేశామన్నారు. ధర్మాజీగూడెంకు చెందిన కర్రా శంకరరావు అన్న క్యాంటీన్‌లో అల్పాహారం చేస్తూ ఎంతో రుచికరంగా ఉండటంతోపాటు కేవలం రూ.5లకే అల్పాహారం దొరకడం తమలాంటి వ్యవసాయ కూలీలకు ఎంతో ఉపయోగం అన్నారు.

# రూ.25 లక్షలు మోసం కేసులో ముద్దాయికి రిమాండ్

**కైకలూరు, మేజర్ న్యూస్,** కైకలూరుకి చెందిన కీర్తన ఫైనాన్స్లో బ్రాంచ్ మేనేజర్‌గా పనిచేసిన రుద్రపాటి సూర్యం, వైస్ ప్రెసిడెంట్ అయిన రుద్రపాటి స్టైి లాబ్ ఇద్దరు కలిసి కీర్తన ఫైనాన్స్లో పనిచేస్తూ లోన్ దారుల వద్ద నుండి లోనికి సంబంధించిన డాక్యుమెంట్స్ తీసుకుని వారి పేరు మీద లోను తీసుకొని ప్రజలను కీర్తన ఫైనాన్స్ కంపెనీ మోసం చేసిందన్నారు. వారి వద్ద నుండి 25 లక్షల రూపాయలు మోసం చేశారని, కీర్తన ఫైనాన్స్ బ్రాంచ్ వారి రిపోర్టు మేరకు కైకలూరు టౌన్ పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 135-2024 యు/ఎస్ 465,409,471,468,420, ఆర్/డబ్ల్యూ 34 ఐపిసి కేసు నమోదు చేశారు. ఈ దర్యాప్తులో భాగంగా రుద్రపాటి సూర్యమును జ్యుడీషన్ రిమాండ్‌కి పంపించారు. కస్టడీకి తరలించిన తరువాత ఈ నెల 13వ తేదీన ఏ -2 అయినా రుద్రపాటి స్టైి లాబ్ కోర్టులో సరెండర్ అయినాడు దర్యాప్తు నిమిత్తం ఏ-2 అయినా రుద్రపాటి స్టైి లాబ్ పోలీసు కస్టడీకి 21నుండి 23 వరకు 3 రోజులు పోలీస్ కస్టడీకి తీసుకొని కేసు దర్యాప్తు అనంతరం కైకలూరు జే ఎఫ్ సి ఎం కోర్టులో హాజరు పరచగా వారి ఉత్తర్వులు మేరకు మచిలీపట్నం జైలుకు తరలించడం అయినదని తెలిపారు. ముద్దాయి వివరాలు రుద్రపాటి స్టైి లాబ్ ముచ్చనపల్లి గ్రామం రెడ్డిగూడెం మండలం అని పోలీసులు తెలియజేశారు.

# పుణ్యక్షేత్రాలకు వెళ్లే యాత్రికుల భద్రత, రక్షణ కోసం పోలీసుల చర్యలు

**- భవానీల చొక్కాలకు రేడియం స్టిక్కర్లు అంటించిన సిఐ విల్సన్, ఎస్ఐ సుధాకర్**



**భీమడోలు,మేజర్ న్యూస్ :** భీమడోలు పోలీస్ సర్కిల్ పరిధిలో గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్రీయ రహదారులపై కాలినడకన వివిధ పుణ్యక్షేత్రాలకు వెళ్లే యాత్రికుల భద్రత, రక్షణ దృష్టిలో ఉంచుకొని సేవా కార్యక్రమాలను చేపట్టిన భీమడోలు సర్కిల్ ఇన్స్పెక్టర్ యు.జె విల్సన్ సేవలను పలువురు ప్రశంసిస్తున్నారు. ఈ విషయమై సబ్ ఇన్స్పెక్టర్ సుధాకర్ ఆయన సిబ్బంది సేవా కార్యక్రమాలు చేపట్టిన సర్కిల్ ఇన్స్పెక్టర్‌కు తమ వంతు సహకారాన్ని అందజేశారు. కార్యక్రమాన్ని నూతన జాతీయ రహదారిపై సూరప్పగూడెం ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత చేపట్టారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేలాదిగా యాత్రికులు చిన్న గ్రూపులుగా ఏర్పడి, లేదా వ్యక్తిగతంగా కాలినడకన పుణ్యక్షేత్రాలకు చేరుకోవటం ఆనవాయితీగా మారిందన్నారు. ఇదే క్రమంలో రాత్రి సమయంలో సైతం వారం తమ కాలినడక యాత్రలను కొనసాగిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా తెల్లవారుజామున ఈ విధంగా పయనించే వారి సంఖ్య ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు వివిధ వాహనాలు తమ ఎదురుగా కాలినడకన వెళ్లే యాత్రికులను గుర్తించడంలో జాప్యం జరగటం, నిర్లక్ష్య వైఖరి కారణంగా కాలినడక యాత్రికులు ప్రమాదాలకు గురువుతున్నారని అన్నారు.

ఒక్కోక్క సమయంలో రోడ్డు ప్రమాదంలో చిక్కుకున్న వారి.వివరాలు తెలియని పరిస్థితి నెలకొంటుందని చెప్పారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని ఎస్పీ ఆదేశాలు, సూచనలు మేరకు యాత్రికుల భద్రత కోసం చర్యలు చేపట్టామన్నారు. దీనికోసం వారి వివరాలతో కూడిన రేడియం స్టిక్కర్ కాగితాలను వారి చొక్కాల వెనుక భాగంలో అతికిస్తున్నామన్నారు. దీనివల్ల చీకట్లో సైతం కాలినడకన వెళ్లే యాత్రికులను వాహనదారులు ముందస్తుగా గుర్తించి, ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త పడే అవకాశం ఉంటుందన్నారు. రాత్రి సమయంలో భద్రతతో పాటు కనీస సౌకర్యాలు గల ప్రాంతాల్లో విశ్రాంతి తీసుకోవడం, పొగ మంచు కమ్ముకున్న సమయంలో వెలుగు వచ్చిన తర్వాత ప్రయాణాలు కొనసాగించాలని సూచించారు. అనంతరం ఎస్సై సుధాకర్‌తో కలిసి సర్కిల్ ఇన్స్పెక్టర్ విల్సన్ ప్రయాణికుల చొక్కా వెనుక భాగంలో స్టిక్కర్ లను అంటించే కార్యక్రమాన్నికి శ్రీకారం చుట్టారు.

## 51 మద్యం బాటిళ్లు స్వాధీనం : కేసు నమోదు



**కలిదిండి,మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీకె ప్రతాప్ శివ కిషోర్,ఏలూరు సబ్ డివిజన్ డిఎస్పీ డి శ్రావణ్ కుమార్ ఆదేశాలపై కైకలూరు రూరల్ సిఐ వి రవి కుమార్ ఆధ్వర్యంలో కలిదిండి ఎస్ఐ వి వెంకటేశ్వరరావు 51 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఆయనకు రాబడిన సమాచారం మేరకు తన సిబ్బందితో కలసి కలిదిండి గ్రామ పంచాయతి ఆఫీస్ దగ్గరలో అక్రమంగా మద్యం అమ్ముతున్న కొండంగి గ్రామానికి చెందిన మోషే అనే వ్యక్తిని అదుపు లోకి తీసుకొని అతని వద్ద నుండి 51 క్వార్టర్ బాటిల్స్ మద్యం స్వాధీన పరచుకొని కేసు నమోదు చేసినట్లుగా కలిదిండి ఎస్ఐ తెలిపారు.

## క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్న టిడిపి నేత బిఎస్ఆర్



**కైకలూరు,మేజర్ న్యూస్,** కైకలూరు మండలం ఆచవరం గ్రామం (ఆనందరావుపేట)లో సోమవారం జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలలో ఆ గ్రామం పెద్దలు ,యువత ఆహ్వానం మేరకు పాల్గొన్నటువంటి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలుగుదేశం పార్టీ నాయకులు బూరుబోయిన శ్రీనివాసరావు(బి ఎస్ ఆర్) పాల్గొని ముందుగా క్రైస్తవ సోదర సోదరీమణులకు దైవజనులకు సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బిఎస్ఆర్ మాట్లాడుతూఏసుక్రీస్తు లా ప్రేమ కరుణను కలిగి ఉండాలని ప్రతి ఒక్కరూ క్షమాగుణంతో సర్వ ప్రాణులను ప్రేమిస్తే యావత్ ప్రపంచం సుఖశాంతులతో ఉంటుందన్నారు. ఈ సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొనటం నాకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జి.కె.వి.సుబ్బారావు(కాశి)కి ఘన నివాళి






**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక అల్లూరి సీతారామరాజు స్టేడియంలో సోమవారం ఏర్పాటు చేసిన కీర్తిశేషులు జి.కె.వి.సుబ్బారావు(కాశి) ఫుట్‌బాల్ కోచ్ మెమోరియల్ జిల్లా నిడజమ్ మీట్ సందర్భంగా జిల్లావ్యాప్తంగా వందమంది పైగా క్రీడాకారులు విచ్చేశారు.ఈ కార్యక్రమంలో మలినేని గోపీచంద్ భార్య సత్యా ఏలూరు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు గుల్ల ప్రసాద్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అశోక్ నగర్,వీరమాచినేని వెంకటనారాయణ భవనం నందు ఏర్పాటుచేసిన పెద్దకర్మ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సుబ్బారావు లాగా సేవాగుణం అలవాచుకోవాలని సూచించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్న ఏలూరు జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ సెక్రెటరీ జి శివ శంకర్ పవన్ కుమార్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఆర్ స్టేడియం మార్నింగ్ వాకింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, వివిధ వ్యాయామ,క్రీడల కోచులు,క్రీడాకారులు,వివిధ పార్టీనాయకులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.కీర్తిశేషులు జి కె వి సుబ్బారావు గారు చేసిన సేవలు గురించి పలువురు కొనియాడారు.

# కొత్త వస్త్రాలతో మురిసి పోయిన చిన్నారుల మోములు






## సామాజిక సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న చింతమనేని చారిటబుల్ ట్రస్ట్

**పెదవేగి,మేజర్‌న్యూస్:** సామాజిక సేవలతో ఎల్లప్పుడూ ముందు ఉండే ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మరో నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దుగ్గిరాలలోనీ క్యాంపు కార్యాలయంలో సోమవారం జరిగిన గివ్‌బ్యాక్ కార్యక్రమంలో భాగంగా తనకు బహుకరించిన శాలువాలతో దాదాపు 200 మంది చిన్నారులకోసం ప్రత్యేకంగా రూపొందించిన కొత్త బట్టలను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సోమవారం ఉదయం ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చింతమనేని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూపొందించిన ఈ గివ్ బ్యాక్ కార్యక్రమం ద్వారా తనకు లభించిన శాలువాలను దెందులూరు నియోజకవర్గంలోని అనేక సంక్షేమ హాస్టల్లో, అవసరత కలిగిన నిర్భాగ్యులైన చిన్నారులకు నూతన వస్త్రాలుగా వారి కొలతలను సేకరించి మరికుట్టించి వారికి ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ విధంగా ఒక్కొక్క జతకు లెగ్గిన్స్ ను కూడా సమకూర్చి కుట్టు కూలీతో కలిపి సుమారు రూ. 450 వెచ్చించటం జరిగిందని, ప్రతి చిన్నారి కొలతలను ముందుగా సేకరించి, వారి పేరు మీద వస్త్రాలు రూపొందించడం జరిగిందని తెలిపారు. అదే విధంగా త్వరలో మగ పిల్లలకు కూడా ఇతర బహుమానాలు అందించి వారి ముఖాల్లో కూడా సంతోషాన్ని పంచేలాగా కూడా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని సతీమణి చింతమనేని రాధా రాణి మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా తమ చింతమనేని చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో ఏళ్లుగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, సాటి మనిషికి సహాయపడటం అంటే, దేవుడు తమకు ఇచ్చినటువంటి అదృష్టంగా తాము భావిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తాతా సత్యనారాయణ, మేక కనకరాజు సహా పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీస్తు బోధనలు ఆచరించి సన్మార్గంలో పయనించాలి



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** క్రీస్తు బోధనలలో మంచిని గ్రహించి సన్మార్గంలో పయనించాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ యు.జె.విల్సన్ సెమీ క్రిస్మస్ సందేశంగా తెలిపారు. మాంటిస్సోరి విద్యాసంస్థల అధినేత కె. ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను సోమవారం సాయంత్రం కళాశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్కిల్ ఇన్స్పెక్టర్ విల్సన్ మాట్లాడుతూ, కళాశాలకు చెందిన విద్యార్థులు భవిష్యత్తులో కళాశాల యాజమాన్యం పర్యవేక్షణలో నాణ్యత ,విలువలతో కూడిన విద్యను నేర్చుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అభిలషించారు. సెమీ క్రిస్మస్ సందర్భంగా కేకును కోశారు. ఈ సందర్భంగా ప్రదర్శిం చిన వివిధ కార్యక్రమాలను తిలకించారు. నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో పాస్టర్లు. పి.సి.జాషువాపాల్, ఎం.విజయ్‌కుమార్, కళాశాలల ప్రధాన ఆచార్యులు ఆర్. అశోక్,పి.కేసరి, ఇన్చార్జి ప్రిన్సిపాల్ పి.బాలు,బాబీ మాస్టారు తోపాటు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు పనులు పరిశీలించిన ఎమ్మెల్యే బడేటి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** స్థానిక 40వ డివిజన్ కరణంవారి వీధిలో సుమారు 22 లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న బీటీరోడ్డు నాణ్యత పనులను సోమవారం ఉదయం ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య, నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ చోడేవెంకటరత్నం, మున్సిపల్ అధికారులు,పలువురు కార్పొరేటర్లు,స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో పీఎంపీల పాత్ర అత్యంత కీలకం





**ఏలూరు, మేజర్ న్యూస్:** సమాజంలో పిఎంపిల పాత్ర అత్యంత కీలకమని ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. ఏలూరు కోటదిబ్బలోని శ్రీ సీతారామ భర్తీయ కళ్యాణ మండపంలో సోమవారం పిఎంపి అసోసియేషన్ 62వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే బడేటి చంటి, ఆర్టీసి విజయవాడ జోన్-2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తొలుత వారికి అసోసియేషన్ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ తమ సమస్యల్ని పరిష్కరించాలని 215 మంది ఎమ్మెల్యేలకు పిఎంపి అసోసియేషన్ నేతలు వినతిపత్రాలు అందించానన్నారని, అందరికంటే ముందుగా తన పరిధిలోని పిఎంపిల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. పిఎంపిలు చేస్తోన్న ప్రజాసేవల్ని పరిగణలోకి తీసుకుని వారికితగిన గుర్తింపు నిచ్చేందుకు కృషిచేస్తానని ఆయన భరోసా ఇచ్చారు. జోన్ - 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ పిఎంపిలు అందిస్తోన్న వైద్య సేవల్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కో - ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, అసోసియేషన్ జాతీయ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విబిటి రాజు, డాక్టర్ చెరుకూరి నరేష్, డాక్టర్ బి.కృష్ణ, ఏలూరు జిల్లా అధ్యక్షులు ఆనందం సుబ్బారావు,జిల్లా కార్యదర్శి ఎం.జయరాము, జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకుల పంపిణీ పై ఫిర్యాదులు రాకూడదు



**పాలకోడెరు, మేజర్ న్యూస్:** తమకు నిత్యావసర సరుకులు అందలేదని ఏఒక్క కార్డుదారుడి నుంచి ఫిర్యాదులు రాకూడదని పాలకోడేరు తహశీల్దార్ భారతి లక్ష్మి స్పష్టం చేశారు. సోమవారం తనకార్యాలయంలో నిర్వహించిన రేషన్ డీలర్ల, ఎం డి యూ ఆపరేటర్లుతో సమావేశం లో ఆమె మాట్లాడారు. రేషన్ డీలర్లు, ఆపరేటర్లు అధికారులకు ఎల్లప్పుడూ అందుబాటులో వుండాలని సూచించారు. రేషన్ డీలర్లు సకాలంలో డబ్బులు చెల్లించి, సరుకులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రేషన్ డీలర్లు, ఆపరేటర్లు సమన్వయంతో వినియోగదారులకు రేషన్ సరుకులు పంపిణీ చేయాలని చెప్పారు. ఇంకా ఈ సమావేశంలో పౌరసరఫరాల డిప్యూటీ తహశీల్దార్ ఆది శేషయ్య, మండల రేషన్ డీలర్స్ అధ్యక్షుడు దొంగ కృష్ణ, సెక్రెటరీ సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ కళాశాల బాడీ బిల్డింగ్ విభాగంలో విజేత సందీప్



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** శ్రీ రత్న డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థి సందీప్ ఇటీవల విశ్వవిద్యాలయ స్థాయిలో నిర్వహించిన అంతర కళాశాల పోటీలలో కళాశాల ప్రతినిధిగా పాల్గొన్నారు. బాడీ బిల్డింగ్. 65 కేజీల విభాగంలో తృతీయ స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో మాంటిస్సోరి విద్యాసంస్థల అధినేత కె.ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న భీమడోలు సి ఐ.విల్సన్ కళాశాల యాజమాన్యం తరపున విజేతగా నిలిచిన సందీప్‌ను సత్కరించారు. క్రీడల్లో సందీప్‌ను ఆదర్శంగా తీసుకోవాలని మాంటిసోరి విద్యాసంస్థల అధినేత కె.ప్రేమ కుమార్ విద్యార్థులను కోరారు. కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అగ్ని బాధితులకు వంట సామాగ్రి అందజేత



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** ఇటీవల వద్దిపర్రు గ్రామం చింతల గరువు నందు జరిగిన అగ్ని ప్రమాదంలో, నిరాశ్రయులైన ములగలేటి వెంకటేశ్వరరావు, ములగలేటి సురేష్, ములగలేటి రమేష్ కుటుంబాలకు ధర్మారావు ఫౌండేషన్ ద్వారా నిత్యవసరాలు, వంట సామాగ్రి, దుస్తులు ధర్మారావు ఫౌండేషన్ సభ్యులు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రావూరి అప్పారావు, పీతల శ్రీను, బొక్క రమాకాంత్, మేడిశెట్టి కేశవ, నాయకులు శీలం శ్రీనివాస్, వడ్లపాటి రాజేంద్ర, విప్పర్తి శారద, మైలే రాజేష్, కడిమి రాంబాబు తదితర నాయకులు పాల్గొన్నారు,

# వసతి గృహాల మరమ్మత్తులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి



### – అధికారులకు జిల్లా కలెక్టర్ నాగరాణి ఆదేశం

**భీమవరం,మేజర్ న్యూస్ :** స్థానిక కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సోమవారం హౌసింగ్, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల అధికారులతో సమావేశమై వసతి గృహాల మరమ్మత్తులపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలకు రూ.1.29 కోట్లు, బీసీ సంక్షేమ వసతి గృహాలకు రూ.15 లక్షల చొప్పున తొలి విడత పరిపాలన ఆమోదం ఇవ్వడం జరిగిందన్నారు. వసతి గృహాల విద్యార్థుల ఇబ్బందులను తొలగించే దిశగా ముందుగానే గృహ నిర్మాణ శాఖకు ఆదేశాలు ఇచ్చి సంక్షేమ వసతి గృహాల మరమ్మత్తులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 51 వసతి గృహాలు ఉన్నాయని, వాటిలో ఎస్.సి – 35, బి.సి – 29, ఎస్టి – 2 ఉన్నట్లు తెలిపారు. ఎస్సీ –29, బిసి – 10, ఎస్టి –1 మొత్తం 40 సంక్షేమ వసతి గృహాలు సొంత భవనాలు కలిగి ఉన్నాయ న్నారు. వసతి గృహాలలో స్లాబ్ మరమ్మత్తులు, టాయిలెట్లు మరమ్మత్తులు, నూతన టాయిలెట్లు ఏర్పాటు, డోర్లు, ఫ్లోరింగ్, ఎలక్ట్రికల్ వర్క్, ఆర్వో ప్లాంట్స్, తదితర పనులను చేపట్టి పూర్తి చేయ వలసి ఉండగా, ఇప్పటికే పనులను ప్రారంభించి చేయడం జరుగుచున్నదని తెలిపారు.అలాగే సీసీ కెమెరాలు, పరుపులు, ఇన్వర్టర్లు తదితర మౌలిక వసతుల అభివృద్ధికి దాతల సహకారాన్ని కోరడం జరిగిందని, ఏ ఏ వసతి గృహాలకు ఏర్పాటు చేయాల్సి ఉందో నివేదికను అందజేయాలని సంక్షేమ శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. నిధులకు ఇబ్బంది లేదని చేపట్టిన పనులను త్వరితను పూర్తిచేసే అందజేయాలని హౌసింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ హరిహరనాథ్, ఈఈ బి.పిచ్చయ్య, బి.సి సంక్షేమ శాఖ అధికారి జివి ఆర్ కె ఎస్ ఎస్ గణపతి రావు, ఎస్టి వెల్ఫేర్ అధికారి డి.పుష్ప రాణి, ఇన్చార్జి ఎస్సీ వెల్ఫేర్ అధికారి బివి ఎస్ బి రామాంజనేయ రాజు పాల్గొన్నారు.

## జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ విజేతలను అభినందించిన జిల్లా కలెక్టర్



**భీమవరం,మేజర్ న్యూస్ :** డిసెంబర్ 5వ తేదీన తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూర్‌లో నిర్వహించిన 62వ జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో విజేతలుగా నిలిచిన తణుకు మాంటిస్సోరి స్కూల్ విద్యార్థులు సోమవారం భీమవరం కలెక్టరేటర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ని కలవడం జరిగింది. ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి విజేతలను అభినందిస్తూ ఏ ఏ పతకాలు గెలుపొందిన విజేతల వివరాలను పేరుపేరునా అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటిస్తూ భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించి జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తేవాలని తెలిపారు. చదువుతోపాటు క్రీడలు, ఇతర అంశాల్లో కూడా ప్రావీణ్యం సంపాదించాలని సూచించారు. ఇన్ లైన్ హాకీ కాడెట్ అండర్–11 విభాగం నందు మైత్రి దాస్ బంగారు పతకం, రోరల్ మిక్స్ హాకీ కాడెట్ అండర్–11 విభాగం నందు కె.నితేష్ గౌడ్ క్యాంస పతకం, రోలర్ మిక్స్ హాకీ సబ్ జూనియర్ అండర్ –14 విభాగం నందు జి.జస్వంత్ క్యాంస పతకంలను సాధించారు. ఈ సందర్భంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి, మాంటిస్సోరి స్కూల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎ.జ్ఞాన మంజరి, ఆంధ్రప్రదేశ్ టీమ్ కోచ్ ఏ.భార్గవ్, జిల్లా రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ నందమూరి రాజేష్, జిల్లా స్పోర్ట్స్ డెవలప్మెంట్ అధికారి ఎం.రాజేష్ ఉన్నారు.

## ప్రతి సోమవారం జరిగే పిజిఆర్ఎస్ సదస్సుకు ఉచిత బస్సు సౌకర్యం

### – అర్జీదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక ఏర్పాట్లు



**భీమవరం,మేజర్‌న్యూస్ :** పిజిఆర్ఎస్ అర్జీదారులు ప్రతి సోమవారం కలెక్టరేట్లో నిర్వహించే కార్యక్రమానికి రావడానికి పడుతున్న ఇబ్బందులు జిల్లా కలెక్టర్ దృష్టికి వచ్చిన వెంటనే, దీనిపై ఆలోచన చేసి సమస్యను పరిష్కరి ంచడం జరిగింది. మెయిన్ రోడ్డు నుండి కలెక్టరేట్‌కు వయోవృద్ధులు, వికలాంగులు చేరుకోవాలంటే రెండున్నర కిలోమీటర్లు ప్రయాణించాల్సి రావడం చాలా వ్యయ ప్రయాసలతో పాటు ఖర్చుతో కూడుకున్నదిగా వుంది. ఈ విషయమై డిఇఓతో చర్చించి ప్రతివారం ఒక స్కూల్ బస్సును రెండు ట్రిప్పులు వేసేలా చర్యలు తీసుకోవడం జరిగింది. ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి సుమారు ఉదయం 9 గంటలకు, 10 గంటలకు, అలాగే తిరిగి కలెక్టరేట్ నుండి మధ్యాహ్నం 12 గంటలకు, మధ్యాహ్నం 1 గంటకు వయోవృద్ధులు, వికలాంగ పిజిఆర్ఎస్ అర్జీదారులకు ఉచిత బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## అర్జీదారులకు రెడ్ క్రాస్‌చే అల్పాహారం పంపిణీ



భీమవరం,మేజర్ న్యూస్ : పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందుజిల్లా కలెక్టర్,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ సి నాగరాణి, ఆదేశాల మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో 200 మంది అర్జీదారులకు అల్పాహారం పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ ఎం ఎస్ వి భద్రిరాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ మల్లేశ్వరరావు, వాలంటరీస్ పాల్గొనడం జరిగింది. అల్పాహారం ఏర్పాటు చేసినందుకు రెడ్ క్రాస్ వారికి, అర్జీదారులు, సిబ్బంది, తమ ధన్యవాదాలు తెలియజేశారు.

## ఆరుగొలను పేట రెవెన్యూ సదస్సులో 8 అర్జీలు



**చాట్రాయి, మేజర్ న్యూస్ :** సోమవారం నాడు మండలంలో ఆరుగొలను పేట. గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించినట్టు. తాసిల్దార్ ప్రశాంతి పేర్కొన్నారు ఈ రెవెన్యూ సదస్సులొ భూ సమస్యలపై ప్రజల నుండి 8 అర్జీలు వచ్చాయని ఆమె పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆరుగొలను.పేట గ్రామ మాజీ సర్పంచ్ ఇజ్జిగాని వెంకటేశ్వరరావు. తెలుగుదేశం పార్టీ నాయ కులు. పలగాని కోటేశ్వరరావు. పుచ్చకాయల సత్యనారాయణ రెడ్డి పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## త్యాగం,దయ, శాంతి కలిగి జీవించడమే నిజమైన క్రిస్మస్

### – క్రిస్మస్ పండుగ అందరి జీవితాల్లో ఆనందాన్ని నింపాలి : డిపిఆర్ఓ



**భీమవరం,మేజర్ న్యూస్ :** స్థానిక కలెక్టరేట్ ప్రాంగ ణంలోని జిల్లా సమాచార శాఖ కార్యాలయం నందు సోమవారం సెమి క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డి.పి.ఆర్.ఓ టి.నాగేశ్వరరావు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ చాలా ప్రత్యేకమైనదని ఏ మతమైనా విశ్వశాంతినే భోధిస్తుంద న్నారు. త్యాగం, దయ, శాంతి వంటి గుణాలు ఇతరుల పట్ల కలిగి జీవించడమే నిజమైన క్రిస్మస్ సందేశంమని తెలిపారు. ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ వివిధ పనుల ఒత్తిళ్లతో కూడుకుని జీవిస్తున్నారని, అందరినీ కలుపుకొని ఒక సమాజంగా ఏర్పరచడంలో ఇటువంటి పర్వదినాలు ప్రముఖ పాత్ర పోషిస్తాయన్నారు.

దేవుని పట్ల విశ్వాసం ఉంచడం చాలా అవసరమని ఇదే మనలను నిత్యం నడిపిస్తుందని తెలిపారు. జీసస్ క్రైస్ట్ ప్రవచించిన ప్రేమ, దయ, సేవా గుణాలతో సమాజం శాంతి సౌఖ్యాలతో వెల్లివిరియాలని డిపిఆర్ఓ ఆకాంక్షించారు. తొలుత రికార్డ్ అసిస్టెంట్ దేవరకొండ సోమరాజుతో కేకును కట్ చేయించి డిపిఆర్ఓ, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలలో సీనియర్ అసిస్టెంట్ కెటియంకె సత్యనారాయణ రాజు, పబ్లిసిటీ అసిస్టెంటు చించిలి శ్రీనివాస నెహ్రూ, రికార్డు అసిస్టెంట్ దేవరకొండ సోమరాజు, ఫోటోగ్రాఫర్ పి.వై రత్నాకర్, టెక్నికల్ సబార్డినేట్ పి.వీరభద్రం పాల్గొన్నారు.

# సుపరిపాలన దిశగా అడుగులు





### – విభిన్న ప్రతిభావంతుల అర్జీల స్వీకరణకు ప్రత్యేక ఏర్పాట్లు

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో వినతులిచ్చేందుకు వచ్చే అర్జీదారుల సౌకర్యార్థం జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పలు ఏర్పాట్లు చేశారు.అర్జీదారుల కోసం కుర్చీలు, తాగునీటి సౌకర్యాలు కల్పించారు. అర్జీదారుల సౌకర్యార్థం పలు సూచనలతో కూడిన బ్యానర్ ఏర్పాటు చేశారు.ఫించన్ల విషయమై వారి సౌకర్యార్థం ఫించన్ల సహాయ సేవా కేంద్రము కూడా ఏర్పాటు చేశారు. మరి ముఖ్యంగా విభిన్న ప్రతిభావంతుల సమస్యలపై వచ్చిన అర్జీలను సానుకూలంగా పరిష్కరించేందుకు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.దివ్యాంగుల కొరకు ప్రత్యేక రిసెప్షన్ కౌంటరును ఏర్పాటు చేశారు. వారి సమస్యలకు సంబంధించి అర్జీలను వ్రాసేందుకు సహాయ కేంద్రాన్ని ఏర్పాటుచేశారు. దివ్యాంగుల కొరకు మూడు చక్రాల సైకిళ్లను ఏర్పాటు చేయడంతోపాటు త్రాగునీరు, ప్రధమ చికిత్సాకేంద్రం, మరుగుదొడ్ల ఏర్పాట్లను చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చిన వారికి తేనీరు(టీ) అందించే ఏర్పాటును కూడా చేశారు. విభిన్న ప్రతిభావంతులు సమస్యల పరిష్కారం కొరకు వ్యయ, ప్రయాసలతో ఎంతోదూరం నుంచి రావడం జరుగుతుందని వారు సంబంధిత అర్జీలను సమర్పించేందుకు వీలుగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

వారు అర్జీలు సమర్పించేందుకు అవసరమైన వారికి మూడుచక్రాల సైకిళ్లను ఏర్పాటు చేసి వేదికవరకు తీసుకువెళ్లే ఏర్పాట్లు చేశారు. అక్కడ వారినుండి అర్జీలు స్వీకరించేందుకు సంబంధిత అధికారులతో ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. దివ్యాంగులకోసం చేసిన ఏర్పాట్లను జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు స్వయంగా పర్యవేక్షించారు.